Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, మే 30, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## జూన్ 8న చేప ప్రసాదం పంపిణీ

హైదరాబాద్: జూన్ 8న చేప ప్రసాదం పంపిణీ కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్, జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ కలెక్టర్, వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉబ్బస వ్యాధిగ్రస్తుల కోసం బత్తిని కుటుంబం నగరంలో ప్రతి సంవత్సరం పంపిణీ చేస్తున్న చేప ప్రసాదం కార్యక్రమం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.





# కేటీఆర్ టార్గెట్‌గా కవిత


**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మీడియాతో చిట్‌చాట్‌లో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణవ్యాప్తంగా సంచలం సృష్టిస్తున్నాయి. పార్టీలోని అంతర్గత సమస్యలను మీడియాతో పంచుకోవడంతో, ఆ పార్టీలో అంతర్గత సంక్షోభం నెలకొన్నట్లు అర్థం అవుతోంది.**

హైదరాబాద్, మే 29 : తనపై కుట్రలు జరుగుతున్నాయని చెప్పడం ఆ గులాబీ పార్టీలో పాతుకుపోయిన విభేదాలు, నాయకత్వ సంక్షోభాన్ని చూపించేలా ఉన్నాయితనపై కుట్రలు జరుగుతున్నాయంటూ మాట్లాడిన కవిత పార్టీపై జరుగుతున్న మరో కుట్రను బహిర్గతం చేశారు. బీఆర్ఎస్ ని బీజేపీలో కలిపేందుకు కొందరు పార్టీ అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కుట్ర తాను జైలుకు వెళ్లినప్పటి నుంచి మొదలైందని వివరించారు. జైలుకు వెళ్లేటప్పుడు పార్టీకి రాజీనామా చేస్తానని చెప్పినా తన మాట వినలేదని వాపోయారు. అయితే ఇక రానున్న రోజుల్లో పార్టీ మనుగడ కష్టం అన్న రీతిలో ఆమె చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు గులాబీ పార్టీ కార్యకర్తలు, నేతలను షాక్‌కు గురి చేస్తున్నాయి. అంతే కాకుండా తాను ఈ కుట్రలకు అడ్డుపడుతున్నందుకే తనను బయటకు పంపే కుట్రలు చేస్తున్నారన్నట్లుగా కవిత వ్యాఖ్యలు ఉన్నాయి.కేసీఆర్‌కు తాను రాసిన లేఖను ఎవరు బయటపెట్టారో వెలికి తీయమంటే తనపై దుష్ప్రచారానికి దిగారని ఆగ్రం వ్యక్తం చేశారు కవిత. లీకు వీరులు పట్టుకోమంటే, గ్రీకు వీరులు తనపై దండెత్తుతున్నారని ఎద్దేవా చేశారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యలు నాయకత్వ స్థానంలో ఉన్న కొందరు నేతలు తనను పార్టీలో బలిపశువును చేసేందుకు కుట్రలు చేస్తున్నారన్న చర్చకు దారి తీస్తోంది. తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వచ్చిన తప్పుడు వార్తలను ఎందుకు పార్టీ ఖండించడం లేదని

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటన

### బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా ప్రభాస్ 'కల్కి'.. బెస్ట్ యాక్టర్‌గా బన్నీ





హైదరాబాద్, మే 29 తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ ఛైర్ పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో అవార్డులు ప్రకటించారు. 2024 ఏడాదికి సంబంధించి.. ఫస్ట్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా.. ప్రభాస్ 'కల్కి 2898 ఏడి' మూవీ నిలిచింది. అలాగే సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ 'పొట్టేల్', థర్డ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ 'లక్కీ భాస్కర్' పురస్కారాలు అందుకున్నాయి.మొత్తం 1,248 నామినేషన్లను కమిటీ పరిశీలించింది. వ్యక్తిగత కేటగిరీలో 1,172.. ఫీచర్ ఫిల్మ్ డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్ వంటి ఇతర విభాగాల్లో 76 అప్లికేషన్స్ వచ్చాయి. దాదాపు 14 ఏళ్ల తర్వాత ఈ అవార్డులను ప్రకటించారు. 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ 31 వరకూ ఏడాదికి

(మిగతా 2వ పేజీలో)

# విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి

### పెద్ద ఎత్తున రాష్ట్ర అవతరణ దినోత్సవం ఉపముఖ్యమంత్రి భట్టి




ఖమ్మం : అధికారులతో సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సమావేశం చాలా ప్రత్యేకత సంతరించుకున్న సమావేశం. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్ కి వేశాం, గతంలో 2,3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు. దీనికి అధికారులకు అభినందనలు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి, దేశంలో ఎక్కడ లేని విధంగా, 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నామని అన్నారు. ఒకటి రెండు చోట్ల చిన్న పొరబాట్లు జరిగి, ఇంత మంచి కార్యక్రమానికి చెడ్డపేరు తీసుకుని రావద్దు. సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి, నకిలీ విత్తనాలు అమ్మవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు. నకిలీ విత్తనాలు అమ్మేవారీ పై చాలా తీవ్రమైన పరిణామాలు ఉంటాయి. భూ భారతి అనేది 10 ఏళ్లు చూసాం, ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి. ధరణి నీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టుగానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారని అన్నారు. రాష్ట అవతరణ దినోత్సవం జూన్ రెండు పెద్ద ఎత్తున నిర్వహిస్తాం. జిల్లా కలెక్టర్ లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి. వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంచార్జి మంత్రి కి

(మిగతా 2వ పేజీలో)

# మంత్రులకు డిన్నర్ పార్టీ

### తెలంగాణ కేబినెట్ విస్తరణ మళ్లీ ముహూర్తం వాయిదా!





**హైదరాబాద్, మే 29, (వాయిస్ టుడే)**

తెలంగాణ కేబినెట్ విస్తరణ మళ్లీ ముహూర్తం వాయిదా పడింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు మరో ఆసక్తికర పరిణామం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులందరికి తన ఇంట్లో డిన్నర్ పార్టీ ఇవ్వడంతో మళ్లీ కేబినెట్ అంశం తెరపైకొచ్చింది.సీఎం పిలుపుతో మంత్రివర్గం కదిలింది..! మా ఇంటికొచ్చి విందు ఆరగించి పోండి అన్న ఆహ్వానంతో దాదాపుగా మంత్రివర్గం మొత్తం సీఎం ఇంట్లో వాలిపోయింది. ముఖ్యమంత్రి ఇచ్చిన విందును ఆరగించింది..! అంతా ఓకే కానీ.. ఇప్పుడే ఈ డిన్నర్ ఎందుకు..? సీఎం ఢిల్లీ వెళ్లనుండటంతో సడెన్‌గా ఈ విందు ఏర్పాటేంటి..? విందు పేరుతో మంత్రులంతా ఏం చర్చించారు..? సీఎం వాళ్లకు ఏం చెప్పారు..? ఇప్పుడీ అంశాలే ఆసక్తిని పెంచుతున్నాయి. కేబినెట్ బెర్త్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న నేతల్లో మరింత ఉత్కంఠ రేపుతున్నాయి.మొన్ననే మంత్రివర్గ విస్తరణ దాదాపుగా పూర్తైందని.. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అందుబాటులో లేకపోవడంతో ప్రకటన వాయిదా పడిందని పార్టీ నేతలు చెప్పుకొచ్చారు. ఖర్గే ఈనెల 30న అంటే రేపు ఢిల్లీలో ల్యాండ్ అవుతారు. అలాగే ఇట్నుంచి సీఎం రేవంత్ రెడ్డి కూడా రేపే హస్తినకు వెళ్తారు. దీంతో ఇన్నాళ్ల నిరీక్షణకు రేపు ఎండ్ కార్డ్ పడబోతోందన్న ప్రచారం గట్టిగా నడుస్తోంది. ఆ కేబినెట్ విస్తరణ ఊహాగానాల నేపథ్యంలోనే ఈ ప్రైవేట్ డిన్నర్‌పై తెలంగాణ కాంగ్రెస్‌లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. విస్తరణకు ముందు సీఎం ఆనవాయితీగా ఇస్తున్న డిన్నర్ అంటూ కూడా బయట టాక్ వినిపిస్తోంది.నేను మంత్రినవుతా.. నేను మంత్రినవుతా ఇప్పటికే ఎంతోమంది బడా నేతలు ఉవ్విళ్లూరుతున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఎన్నో ప్రయత్నాలు చేశారు. మంత్రిపదవి కోసం పార్టీకే అల్టిమేటం జారీ చేసిన నేతలూ ఉన్నారు. వాళ్లంతా ఈ డిన్నర్ మీటింగ్‌ని ఆసక్తిగా తిలకించారు. మంత్రివర్గ విస్తరణపైనే మాట్లాడారంటూ చర్చించుకుంటున్నారు. ఆ లిస్ట్‌లో తమ పేరు ఉందో లేదోనన్న టెన్షన్‌లో పడ్డారు నేతలు. మొత్తంగా.. సీఎం డిన్నర్ పార్టీపై ఓవైపు ఆసక్తి.. మరోవైపు నేతల్లో ఉత్కంఠ నెలకొంది.

# కారుకు కీ దొరికేనా



**హైదరాబాద్, మే 29, (వాయిస్ టుడే)**

మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రస్తుతం బీఆర్ఎస్ లో కీలక నేతగా మారారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మించి హరీశ్ దూసుకు పోతున్నారు. ప్రతి అంశంలో హరీశ్ ముందుంటున్నారు. హరీశ్ జిల్లాల పర్యటనకు వెళు తున్నప్పుడు వచ్చే రెస్పాన్స్ మామూలుగా ఉండటం లేదు.అదే ఇప్పుడు గులాబీ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. వరసగా అనేక జిల్లాల్లో ఆయన పర్యటించి వచ్చారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా హరీశ్‌రావు నాయకత్వంపై గులాబీ పార్టీ క్యాడర్‌లో నమ్మకం పెరుగుతుంది. పార్టీ ఓటమి చెందినా ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా కార్యకర్తలకు అండగా ఉండే మాస్ లీడర్ గా హరీశ్ రావు గుర్తింపు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెచ్చుకున్నట్లుంది. ట్రబుల్ షూటర్ గా కూడా మారారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆయన కేవలం మంత్రిగానే ఉన్నారు. అప్పుడు పాలన అంతా కేసీఆర్, కేటీఆర్ చేతుల్లోనే నడిచేది. ఇక ఎన్నికల సమయంలో టిక్కెట్లను ఖరారు చేసే సమయంలో కూడా మామ కేసీఆర్ మేనల్లుడు హరీశ్ రావు ప్రతిపాదనలను పెద్దగా పట్టించుకోలేదన్నారు. అంతా కేసీఆర్, కేటీఆర్ ఇష్టారాజ్యంగానే టిక్కెట్ల కేటాయింపు జరిగింది. ఇక రాజ్యసభ, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలోనూ హరీశ్‌రావు జోక్యం అనేది ఏమాత్రం తొమ్మిదేళ్ల పాటు జరగలేదు. దీంతో హరీశ్‌రావు తనకు అత్యంత సన్నిహితులు, అనుచరులకు కూడా ఆయన నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించుకోలేకపోయారంటారు.ఇక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ ను నియమించినప్పుడు కూడా హరీశ్‌రావు ఒకింత అసంతృప్తికి

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

శుక్రవారం,
మే 30, 2025


మొదటిపేజీ తరువాయి)

## విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి

అప్పగించాలి. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పరచొద్దని అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయి గా నిధులు విడుదల చేస్తాం. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్ లు సీరియస్ గా పని చేయాలి. తాగు నీరు కి సంబంధించి లీకేజి లు జరగకుండా అధికారులు పని చేయాలి. ఆసుపత్రులకు సంబంధించి అన్ని ఆసుపత్రులు పిహెచ్సీ నుండి జిల్లా ఆసుపత్రుల వరకు మంచిగా పని చేయాలి. ఉదాసీనత లేకుండా ఉండాలని చెప్పాను, అధికారులు పరుగులు పెట్టాలి, 10 ఏళ్లు వెనుకపడ్డాం. పరుగు పెడితే తప్పించి లక్ష్యాలను అందుకోలేము. జూన్ రెండవ తేదీన ఘనముగా నిర్వహించండని అన్నారు.

## కారుకు కీ దొరికేనా

గురయ్యారని చెబుతారు. అందుకే కేటీఆర్ ఆయన ఇంటికి వెల్లి మరీ కలసి బావతో మాట్లాడి వచ్చారని చెబుతారు. హరీశ్‌రావు గులాబీ పార్టీకి పెద్ద ఎస్సెట్. అందులో ఏమాత్రం సందేహం లేదు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి మామ కేసీఆర్ వెన్నంటి ఉంటూ ఆయన చెప్పిన పని చేస్తూ వచ్చిన హరీశ్ రావు తర్వాత మంత్రివర్గంలో చేరినా పెద్దగా పాలనలో జోక్యం లేకుండా చేశారన్న ఆరోపణలున్నాయి. అలాగే పార్టీపై ఆయనకు పట్టు పెంచే పరిస్థితి కూడా లేదు. ఎందుకంటే బీఆర్ఎస్ లో ఆయనకు కీలక పదవి ఏమీ లభించకపోవడమే ఇందుకు కారణం. కానీ హరీశ్‌రావు కేసీఆర్ నాయకత్వాన్ని ఎన్నడూ వ్యతిరేకించలేదు. అధికారం కోల్పోయిన తర్వాత హరీశ్‌రావు మరింతగా పాపులర్ అవుతున్నారు. తాజాగా కవిత ఎపిసోడ్ తర్వాత హరీశ్ రావుకు మరింతగా పార్టీ అధినాయకత్వంలో నమ్మకం పెరిగింది. దాదాపు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు వెల్లి హరీశ్ రావు సమావేశమవుతున్నారు. కేవలం కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యే అంశాలు మాత్రమే కాకుండా రాష్ట్ర రాజకీయ పరిస్థితులను గురించి కూడా చర్చిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిత్యం విరుచుకుపడుతూ హరీశ్ రావు బీఆర్ఎస్‌లో ఏ ఘటన జరిగినా హరీశ్ ముందుంటున్నారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ లో కేసీఆర్, కేటీఆర్‌లను మించి మరింత పదునుగా విమర్శలు ప్రభుత్వంపై చేస్తుండటంతో కారు పార్టీలో హరీశ్ కు ఫ్యాన్స్ మరింత పెరుగుతున్నారు.



## తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటన

ఒక ఉత్తమ చిత్రానికి.. సెన్సార్ అయిన చిత్రాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. 2024కు సంబంధించి అన్నీ కేటగిరీల్లోనూ అవార్డులు ఇచ్చారు. ఉత్తమ నటుడు, దర్శకుడు సహా మొత్తం 21 మందికి వ్యక్తిగత, స్పెషల్ జ్యూరీ అవార్డులు ఇచ్చారు. తెలుగుతో పాటు ఉర్దూ చిత్రాలకూ అవార్డుల్లో ప్రాధాన్యత ఇచ్చారు. వీటితో పాటే ఎన్టీఆర్, బీఎన్ రెడ్డి, పైడి జయరాజు, నాగిరెడ్డి చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య పేర్లలో స్పెషల్ అవార్డులు ప్రకటించారు. 'పుష్ప 2' సినిమాకు అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడిగా అవార్డు వరించింది. అలాగే ఉత్తమ నటిగా నివేదా థామస్.. '35 ఇది చిన్న కథ కాదు' మూవీకి పురస్కారం అందించారు.

**అవార్డుల జాబితా ఇదే..**

ఫస్ట్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ – కల్కి 2898 ఏడీ
సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ – పొట్టేల్
మూడో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ – లక్కీ భాస్కర్
జాతీయ సమైక్యత, మత సామరస్యం,
సామాజిక అభ్యున్నతిపై బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ – కమిటీ కుర్రాళ్లు
ఉత్తమ ప్రజాదరణ చిత్రం – ఐ అండ్ మై ఫ్రెండ్స్
హిస్టరీ విభాగంలో ఫీచర్ హెరిటేజ్ మూవీ – రజాకార్
ఉత్తమ బాలల చిత్రం – 35 ఇది చిన్న కథ కాదు
ఉత్తమ పరిచయ దర్శకుడు – యధువంశీ (కమిటీ కుర్రాళ్లు)

**వ్యక్తిగత విభాగాల్లో..**

బెస్ట్ యాక్టర్ – అల్లు అర్జున్ (పుష్ప 2)
బెస్ట్ యాక్ట్రెస్ – నివేదా థామస్ (35 ఇది చిన్న కథ కాదు)
బెస్ట్ డైరెక్టర్ – నాగ్ అశ్విన్ (కల్కి)
బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ – SJసూర్య (సరిపోదా శనివారం)
బెస్ట్ సపోర్టింగ్ యాక్ట్రెస్ – శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ – భీమ్స్ సిసిరోలియో (రజాకార్)
బెస్ట్ మేల్ ప్లే బ్యాక్ సింగర్ – సిద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకోన)
బెస్ట్ ఫిమేల్ ప్లే బ్యాక్ సింగర్ – శ్రేయ ఘోషల్ (పుష్ప 2 – సూసేకి సాంగ్)
బెస్ట్ కమెడియన్ – సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ – మాస్టర్ అరుణ్ దేవ్
(35 ఇది చిన్నకథ కాదు) మాస్టర్ హారిక (మెర్సీ కిల్లింగ్)
బెస్ట్ స్టోరీ రైటర్ – శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి)
బెస్ట్ స్క్రీన్ ప్లే – వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
బెస్ట్ లిరిసిస్ట్ – చంద్రబోస్ (రాజు యాదవ్)
బెస్ట్ సినిమాటోగ్రాఫర్ – విశ్వనాథ్ రెడ్డి (గామి)
బెస్ట్ ఎడిటర్ – నవీన్ నూలి (లక్కీ భాస్కర్)
బెస్ట్ ఆడియోగ్రాఫర్ – అరవింద్ మీనన్ (గామి)
బెస్ట్ కొరియోగ్రాఫర్ – గణేష్ మాస్టర్ – దేవర – ఆయుధ పూజ సాంగ్
బెస్ట్ ఆర్ట్ డైరెక్టర్ – అధినితిన్ జిహాని చౌదరి (కల్కి)
బెస్ట్ యాక్షన్ కొరియోగ్రాఫర్ – చంద్రశేఖర్ రాథోడ్ (గ్యాంగ్ స్టర్)
బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్ – నల్ల శీను (రజాకార్)
బెస్ట్ కాస్ట్యూమ్ డిజైనర్ – అర్చన రావు, అజయ్ కుమార్ (కల్కి)
స్పెషల్ జ్యూరి అవార్డు(హీరో) – దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్)
స్పెషల్ జ్యూరి అవార్డు (హీరోయిన్) – అనన్య నాగళ్ల (పొట్టేల్)
స్పెషల్ జ్యూరి అవార్డు (డైరెక్టర్) – సుజీత్, సందీప్ (క)
స్పెషల్ జ్యూరి అవార్డు (నిర్మాత) – ప్రశాంతి రెడ్డి, రాజేష్ కళ్లేపల్లి (రాజు యాదవ్)
జ్యూరి స్పెషల్ మెన్షన్ (సింగర్) – ఫారియా అబ్దుల్లా (ర్యాప్ సాంగ్ – మత్తు వదలరా)
బెస్ట్ బుక్ ఆన్ సినిమా – మన సినిమా ఫస్ట్ రీల్ (రెంటాల జయదేవ్)

# కేటీఆర్ టార్గెట్‌గా కవిత




ప్రశ్నించారు. ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు తనను పార్టీలో ఒంటరి చేస్తున్నారన్న భావన వ్యక్తం చేసేలా ఉంది. సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేస్తున్నారన్న కవిత తన జోలికి వస్తే సహించనని హెచ్చరికలు చేశారు. ఈ మాటలు టీం కేటీఆర్ పేరుతో సోషల్ మీడియాలో చేస్తోన్న ప్రచారంపైనే అన్నది మాత్రం స్పష్టంగా అర్థం అవుతోంది. పార్టీలో అందరూ సమానమే అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా కవిత బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని స్పష్టంగా మీడియా ముందు చెప్పినట్లు అర్థం చేసుకోవచ్చు. పార్టీలో నెంబర్ వన్ కేసీఆర్, నెంబర్ టూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అయితే తాను కేసీఆర్ నాయకత్వం తప్ప వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వాన్ని అంగీకరించేది లేదన్న సంకేతాలు ఈ వ్యాఖ్యల ద్వారా పార్టీ అధినేతకు పంపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే పార్టీ అధ్యక్షుడైన కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కేటీఆర్‌కు కట్టబెట్టారు. అయితే తాజాగా కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీలో నెంబర్ టూగా ఉంటున్న కేటీఆర్‌ను ఉద్దేశించినవే అన్న చర్చ విస్తృతంగా సాగుతోంది. ఇది ఓ రకంగా కేసీఆర్ నిర్ణయాన్ని తప్పుబట్టినట్లేనన్న వ్యాఖ్యలు వినపడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే పార్టీలో కేటీఆర్ స్థానాన్ని, ఆయన నాయకత్వాన్ని అంగీకరించేది లేదన్న స్పష్టతను కల్వకుంట్ల కవిత ఈ మీడియా చిట్ చాట్ ద్వారా ఇచ్చినట్లైంది. కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకునే వారిని కవిత వదిలిపెట్టలేదు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే సైలెంట్‌గా ఉన్న గులాబీ నేతలు, మరో నేతకు అంటూ కేటీఆర్ ప్రస్తావన తెచ్చారు. కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇస్తే మాత్రం ఎందుకు హంగామా ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యల ద్వారా కేసీఆర్‌ను మించిపోయినట్లు సదరు నేతల ప్రవర్తన ఉందని చెబుతూనే ఈ విషయంలో కేసీఆర్ మౌనాన్ని కూడా ప్రశ్నించినట్లు ఈ వ్యాఖ్యలు ఉన్నాయి. కోవర్టులు ఉన్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఉదాహరిస్తూ ఆ కోవర్టులను ఎందుకు పార్టీ పక్కకు పెట్టడం లేదని కౌంటర్ క్వశ్చన్ వేశారు. ఈ వ్యాఖ్యలు పార్టీలో మరింత సంచలనంగా మారాయి. కేసీఆర్ తాను సైలెంట్‌గా ఉండిపోయి, కవిత విమర్శిస్తున్న నేతల చేతుల్లో పార్టీ మొత్తాన్ని పెట్టారా అన్న చర్చ గులాబీ పార్టీలో సాగుతోంది."కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ" అని కవిత వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం నాకు లేదు" అని ఆమె తేల్చిచెప్పారు. తనపై, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. "నన్ను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసు" అని అన్నారు. ఈ వ్యాఖ్యలు, తనపై జరుగుతున్న కుట్ర పార్టీలోని అత్యంత సన్నిహితుల లేదా ఇంట్లోని వారితోనే మొదలైనట్లు ఆమె మాటల ద్వారా స్పష్టం అవుతోంది. ఆమె కుటుంబ సభ్యులే తన రాజకీయ భవిష్యత్తుకు అడ్డుపడుతున్నారనే అభిప్రాయం ఆమె మాటల్లో కనిపిస్తోంది. కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా ఆమె ఆరోపించడం గమనార్హం. ఇది కుటుంబంలోనే తనకు వ్యతిరేకంగా చక్రం తిప్పినట్లు ఆమె భావిస్తున్నారని తెలియజేస్తుంది. పార్టీలో తన స్థాయి, ప్రాధాన్యత తగ్గించడానికి అంతర్గతంగానే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె పరోక్షంగా ఆక్షేపించారు. బీఆర్ఎస్ పార్టీ చేయాల్సిన పనులు తాను తెలంగాణ జాగృతి తరపున చేస్తున్నానని కవిత మరో సంచలన వ్యాఖ్యలు చేశారు. "జాగృతి పని చేస్తోంది, బీఆర్ఎస్ ఏం చేయడం లేదు" అని మీడియాతో ఆమె చేసిన వ్యాఖ్యలు చాలా కీలకమైనవిగా చెప్పాలి. పార్టీ తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైందని, ఆ లోటును జాగృతి భర్తీ చేస్తోందని ఆమె చెప్పకనే చెబుతున్నారు. ఇది బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా తెలంగాణ జాగృతిని నిలబెట్టాలనే కవిత ఆలోచనను స్పష్టం చేస్తోందా అన్న ప్రశ్నను సర్వత్రా రేకెత్తిస్తోంది. ఇదే కాకుండా పార్టీలో తన ప్రాధాన్యతను పెంచుకోవడమే కాకుండా, ఒక వేళ తనను పక్కన పెడితే తనకు ప్రత్యామ్నాయ వేదిక ఉందని చెప్పే ప్రయత్నంగా కూడా అర్థం చేసుకోవచ్చు. మరో కోణంలో చూస్తే పార్టీలో తాను చేయాల్సన పనులు చేయనీనందుకే , జాగృతి ద్వారా పని చేస్తున్నానని చెబుతోందా అన్న ప్రశ్నలు తలెత్తేలా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయి. అంటే పార్టీలోతనను జీరో చేసే కుట్ర జరుగుతుందని చెబుతోందని అర్థం చేసుకోవచ్చు. తాను కాంగ్రెస్ పార్టీతో ఆరుగురు ఎమ్మెల్యేలను తీసుకొని వెళ్తానని పత్రికల్లో వచ్చిన వార్తలను ఖండించడమే కాకుండా పార్టీలో జరుగుతున్న పరిణామాలను కవిత తన చిట్ చాట్ ద్వారా బహిర్గతం చేశారు. తనను టార్గెట్ చేస్తోంది కుటుంబ సభ్యులే అని అది కేటీఆరే అని స్పష్టత ఇచ్చేలా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయి. అయితే ఈ పరిణామాలు చివరకు ఎలా దారి తీస్తాయో మాత్రం వేచి చూడాల్సిందే.

# తెలంగాణలో లేఖల లొల్లి...

హైదరాబాద్, మే 29, (వాయిస్ టుడే)

తెలంగాణలో లేఖల రాజకీయం నడుస్తోంది. సాధారణంగా అధికార పార్టీలో ఉన్న నేతలకు ప్రతిపక్ష నేతలు బహిరంగ లేఖలు రాస్తుంటారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు ప్రతిపక్ష పార్టీలు ఓపెన్ లెటర్స్ రాయడం మీడియా హైలెట్ అవడం కామన్. కానీ తెలంగాణలో ఇప్పుడు నయా ట్రెండ్ నడుస్తోంది. సొంత పార్టీ నేతలే ఆయా పార్టీల అధినేతలకు లేఖలు రాస్తున్నారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనే తేడా లేకుండా అన్ని పార్టీల నేతలు వారి పార్టీలో ఉన్న సుప్రీం నేతలకు లేఖాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ లేఖల్లో విమర్శల కంటే ఎక్కువగా ఆవేదన, తమకు జరుగుతోన్న అన్యాయంపైనే గళమెత్తున్నారు నేతలు. తమ తమ పార్టీల్లో లోటుపాట్లు, క్యాడర్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ అగ్రనేతలకు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు లేఖలు రాస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ తెలంగాణలో పాలిటిక్స్‌లో కాక రాజేసింది. డియర్ డాడీ అని సంభాషిస్తూ పార్టీలో జరుగుతున్న విషయాలను అంశాల వారిగా కేసీఆర్‌కు వివరిస్తూ లేఖ రాశారు కవిత. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో తాను గుర్తించిన విషయాలను పాజిటివ్, నెగెటివ్‌గా క్యాటగరైజ్ చేసి మరీ కేసీఆర్‌కు లేఖ రాశారామె. పార్టీలో లోటుపాట్లు, క్యాడర్ చర్చించుకుంటున్న అంశాలను కవిత తన లేఖ ద్వారా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ లేఖ ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ నేతలు సైతం ఏఐసీసీ పెద్దలకు తరచూ లేఖలు రాస్తుంటారు. ముఖ్యంగా పార్టీ చీఫ్ ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలకు రాష్ట్ర నేతలు లెటర్లు రాయడం కామనే. లేటెస్ట్‌గా పార్టీ పెద్దలకు తెలంగాణ నుంచి పలువురు నేతలు లేఖలు రాశారట. సీఎం, పీసీసీ చీఫ్‌లను పదే పదే ఢిల్లీకి పిలవడంపై తెలంగాణ కాంగ్రెస్ నేతల అసహనం వ్యక్తం చేస్తూ ఢిల్లీ పెద్దలకు లేసినట్లు తెలుస్తోంది. ఏఐసీసీ తీసుకునే నిర్ణయాలు ఆలస్యమైతే పార్టీ ఎలా నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారట. రాహుల్ గాంధీ, ఖర్గే, కేసీ వేణుగోపాల్, ప్రియాంక గాంధీ, మీనాక్షి నటరాజన్‌లకు తెలంగాణకి సంబంధించిన పలు అంశాలను లేఖ రూపంలో రాస్తూ మెయిల్ చేసినట్లు పలువురు తెలంగాణ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. పార్టీ ఆలస్యంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీ నేతలు, ఆశావాహులు నిరాశకు గురవుతున్నారని..ఇప్పటిదాకా పదులసార్లు తెలంగాణ నేతలను ఢిల్లీకి పిలిచి మంత్రివర్గాన్ని విస్తరించకపోవడం ఏంటని





ప్రశ్నిస్తూ లేఖ రాశారట. పార్టీ కమిటీలను ఆలస్యం చేస్తే గ్రేటర్, స్థానిక ఎన్నికలపై ఎఫెక్ట్ పడుతుందని, ప్రభుత్వం ఏర్పాటై 17 నెలలు దాటినా కార్పొరేషన్ ఛైర్మన్లను ప్రకటించకపోవడం పట్ల కూడా లేఖలో అసంతృప్తి వెళ్లగక్కారట. ప్రభుత్వం ఏర్పాటైన మొదట్లోనే కార్పొరేషన్, నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తే ఇప్పటికి చాలామందికి అవకాశం వచ్చేదని లేఖలో పేర్కొన్నట్లు సమాచారం. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెద్దలకు కూడా రాష్ట్ర బీజేపీ నేతలు తరచూ లేఖలు రాస్తుంటారు. కాకపోతే బీజేపీ నేతలు రాసే లేఖలు బయటికి రావు. అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఒకరి మీద మరొకరు అధిష్టానంకు ఇంటర్నల్‌గా లేఖలు రాసిన సందర్భాలు ఉన్నాయ్. అంతేకాదు ఆయనకు ప్రెసిడెంట్ పోస్ట్ ఇస్తే ఈ నష్టమని..ఈయనకు పదవి కోసం ఆ నష్టమని..అన్నీ లేఖల్లోనే వివరించారట కమలం లీడర్లు. రాజాసింగ్ లాంటి నేతలైతే తాను పార్టీ హైకమాండ్‌కు చెప్పాల్సిన విషయాలను సోషల్ మీడియాలోనే పెడుతున్నారు. మొత్తం మీద తెలంగాణలో అన్ని ప్రధాన పార్టీలలో లేఖాస్త్రం ట్రెండింగ్‌లో ఉంది. అన్ని పార్టీలలో ఇప్పుడు ఇదే ట్రెండ్ నడుస్తుంది.

# కవిత పార్టీ లెక్కంటో..

నిజామాబాద్, మే 29, (వాయిస్ టుడే)

ఇప్పటి సోషల్ మీడియా కాలంలో నిజాలు ఎవరికీ అక్కరలేదు. ప్రచారంలో ఉంటే సరిపోతుంది. అది నిజమా? అబద్ధమా? అనేది తర్వాత సంగతి.. కాకపోతే కాస్తలో పొగ వస్తే చాలు మంట పెట్టడానికి చాలామంది ఉంటారు. పార్లమెంట్ ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత ఓడిపోయారు అనేది వాస్తవం. ఆ తర్వాత కుమార్తెకు గులాబీ సుప్రీం ఎమ్మెల్సీ స్థానాన్ని కట్టబెట్టారు అనేది కూడా నిజమే. కానీ ఎప్పుడైతే పార్టీలో ఆమె ప్రభావం తగ్గిందో అప్పటినుంచి ఏదో జరిగిపోతోంది అన్నట్టుగా వార్తలు రావడం మొదలైంది. కాకపోతే ఎప్పటికప్పుడు వీటికి గులాబీ బాస్ చెక్ పెట్టుకుంటూ వస్తున్నారు. హరీష్ రావు పార్టీకి దూరంగా ఉన్నారని.. పార్టీ నుంచి వెళ్ళిపోతున్నారని.. కొద్దిరోజులు ప్రచారం జరిగింది. ఆ తర్వాత గులాబీ సుప్రీం దగ్గర నుంచి పిలుపు రావడంతో ఒకసారి గా ఆ పుకార్లకు ఫుల్ స్టాప్ పడింది. మళ్లీ కొద్ది రోజుల తర్వాత కల్వకుంట్ల తారక రామారావు కాబోయే ముఖ్యమంత్రి అని.. మరికొద్ది రోజుల్లోనే పట్టాభిషేకమని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత అది కూడా ఆ వాస్తవమని తేలిపోయింది. ఇక ఇప్పుడు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీకి సంబంధించి రోజుకో తీరుగా వార్తలు వస్తున్నాయి. గులాబీ సుప్రీంకు కల్వకుంట్ల కవిత లేఖలు రాశారు అనేది వాస్తవం. అందులో కొన్ని విషయాలను ప్రస్తావించారనేది కూడా నిజం. కాకపోతే ఈ లేఖల వ్యవహారం గతంలో ఎప్పుడు బయటికి రాలేదు.



అంతర్గత వ్యవహారం బయటికి రావడం.. కల్వకుంట్ల కవిత తన తండ్రిని దేవుడిగా.. చుట్టూ ఉన్నవారిని దయ్యాలుగా అభివర్ణించడం కాస్త చర్చకి దారి తీసింది. మరుసటి రోజు ఆమె సోదరుడు.. కారు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడి హోదాలో విలేకరుల సమావేశం నిర్వహించడం.. పార్టీలోని అంతగత విషయాలు బయటకు చెప్పడం కరెక్ట్ కాదని హెచ్చరించడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇక ఈ పరిణామాలకు తగ్గట్టుగానే రకరకాల వార్తలను కొన్ని పత్రికలు రాయటం.. సోషల్ మీడియాలో కొన్ని యూట్యూబ్ ఛానల్స్ రకరకాల ప్రచారం చేయడంతో తెలంగాణ రాజకీయాలలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. కవిత సొంత పార్టీ ఏర్పాటు సంబంధించిన విషయం కొద్దిరోజులుగా తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తోంది. దీంతో అసలు విషయాలు పక్కదారి పడుతున్నాయి. కవిత ఇంటికి పార్టీ ఎంపీ ఒకరు వెళ్ళటం.. తన తండ్రి దూతగా అతడు కల్వకుంట్ల కవితతో చర్చలు జరపడం.. వంటి పరిణామల తర్వాత కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేయబోరని.. తండ్రి చాటున రాజకీయాలు చేస్తారని ఓ వర్గం మీడియా రాసింది.. ఇవి ఇలా ఉండగానే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మరో బాంబులాంటి వార్త తెలుగు మీడియాలో సంచలనం సృష్టించింది. అయితే దీనిని కవిత ఖండించారు. అయితే ఇలాంటి వార్తలు లీకులు ఇస్తే తప్ప రాసే అవకాశం లేదని.. ఇలానే లీకులు ఇచ్చుకుంటూ పోతే రాజకీయ మనగడే ప్రమాదంలో పడుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.. కల్వకుంట్ల కవితకు రాజకీయ పార్టీ పెట్టుకునే అధికారం ఉందని.. కాకపోతే ఇలా లీకులు ఇచ్చుకుంటూ వెళ్తే ప్రమాదం ఏర్పడుతుందని.. అది అంతిమంగా గులాబీ సుప్రీం కుమార్తెకు నష్టం చేకూర్చుతుందని కొంతమంది వాదిస్తున్నారు.

# రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ మే 29(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజుల రామారం ఉప కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులతో వివిధ డివిజన్లు, కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలాంటి విపత్తులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిబ్బందిని సమాయత్తం చేస్తూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సిద్ధంగా ఉండాలని, అలాగే వివిధ కాలనీలలో, బస్తీలలో కొనసాగుతున్న రోడ్డు, భూగర్భ డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

జంట సర్కిళ్ల లోని బస్తీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు నూతన పనులకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.

వివిధ డివిజన్లలో అసంపూర్తిగా ఉన్న నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీలలో పిల్లలు, పెద్దలకు ఆహ్లాద భరితంగా ఉన్న పార్కులను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఓపెన్ జిమ్ ల నిర్వహణ, ప్రహరీ గోడ నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలన్నారు. జంట సర్కిళ్ల పరిధిలోని శ్రీనివాస్ నగర్, కళావతి నగర్, దేవేందర్ నగర్, భగత్ సింగ్ నగర్, పద్మా నగర్ ఫేస్ 1 కాలనీలలోని స్మశాన వాటికలను ఆధునీకరించి మోడర్న్ గ్రేవ్ యార్డ్ నిర్మించాలని సూచనలు చేశారు. మోడల్ మార్కెట్లను ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా 100% వినియోగించాలి. అవసరమైన చోట కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను చేపట్టి ప్రజలకు అవసరమయ్యేలా చూడాలి. జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు సిగ్నల్ లను ఏర్పాటు చేయాలి.జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ లో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులలోని సిబ్బంది కోసం విశ్రాంతి గదులు, టాయిలెట్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలి. పరికచెరువులో మురుగునీరు కలవకుండా శుద్ధికరణ చర్యలు చేపట్టి చెరువును సుందరీకరించాలి. 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో అసంపూర్తిగా మిగిలిపోయి ఉన్నా పనులను చేపట్టి ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలి.

129 సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

130 సుభాష్ నగర్ డివిజన్ రాజీవ్ గృహకల్ప నుంచి ఎస్.ఆర్. నాయక్ నగర్ వరకు నాలా పనులను అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్మించాలి.

విద్యాసంస్థలు, ఆస్పత్రులు అధికంగా ఉన్న చింతల్ మెయిన్ రోడ్ లో పాదాచారులు రోడ్డు దాటేందుకు అనుగుణంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి.

పాపయ్య యాదవ్ నగర్ నుంచి బాలానగర్ బిబిఆర్ ఆసుపత్రి వైపుగా వెళ్ళే నాలా విస్తరణ పనులను చేపట్టే విధముగా కూకట్ పల్లి సర్కిల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపట్టాలి. తద్వారా కుత్బుల్లాపూర్ లో వరద ప్రవాహం సాఫీగా సాగుతుందని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చూడాలని, ఈ పథకాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఏర్పాటుచేసిన డివిజన్ వార్డు ఆఫీసులలో నిర్ణీత సమయాన్ని నిర్దేశించి అధికారులు, సిబ్బంది ఉండి ప్రజలకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, విజయ శేఖర్ గౌడ్, రషీదా మహమ్మద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కెఎం.గౌరీష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డీఈ లు పాపమ్మ, శిరీష, రూపాదేవి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరించిన సినిమా, స్మగ్లర్ పాత్రకు గద్దర్ అవార్డులా...?

## గద్దర్ ఆశయాలకే అవమానకరం
## ఇది కాంగ్రెస్ పార్టీకి అప్రతిష్టకరం...



సికింద్రాబాద్ : ఉత్తమ చారిత్రిక చిత్రంగా రజాకార్ సినిమాను ఎంపిక చేసిన తెలంగాణ కాంగ్రెస్ గా రేవంత్ రెడ్డి వ్యవహారించడం అత్యంత ప్రమాదకరం అని, ఇది కాంగ్రెస్ పార్టీ లౌకిక ప్రజాస్వామ్యానికి అప్రతిష్ట అని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు విమర్శించారు. గురువారం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం భూపతి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ఎంతో కాలం గా ఎదురుచూస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు గురువారం ప్రకటించడం, ప్రకటించిన తీరు యావత్ కళా హృదయాలను కలచి వేసిందన్నారు. తెలంగాణ సమాజాన్ని కించపరచడం అత్యంత దుర్మార్గమనీ, తెలంగాణ ప్రజాధనం వృధా చేస్తారన్నారనీ విమర్శించారు. 2024 ఉత్తమ మొదటి చిత్రంగా చరిత్ర విభాగంలో ఫ్యూచర్ హెరిటేజ్ చిత్రంగా రజాకార్ సినిమా కు, రెండవ చిత్రం పోటేలు సినిమా కు, మూడవ చిత్రం లక్కీ భాస్కర్ సినిమాకు, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ కు ఉత్తమ దర్శకుడు గా కల్కి సినిమా కు ఇవ్వడం, కల్కి సినిమా గాని రజాకార్ సినిమా గాని మతతత్వ సినిమాలనీ, చరిత్రను వక్రీకరించిన సినిమాలు, మత ఉన్మాదాన్ని ప్రేరేపించిన సినిమాలనీ అన్నారు. ఇటువంటి సినిమాలకు గద్దర్ అవార్డ్స్ ప్రకటించి గద్దర్ ను అవమానించడమేననీ అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను కించపరచడమేనన్నారు. తక్షణమే గద్దర్ అవార్డు సెలక్షన్ కమిటీని రద్దు పరచాలనీ, సెలక్షన్ కమిటీ ఏం ప్రామాణికతను పాటించారో ప్రజలకు వివరించాలనీ డిమాండ్ చేశారు. ఇలాంటి మతతత్వ సినిమాలకు రేవంత్ రెడ్డి అవార్డ్స్ ఇవ్వడం తెలంగాణ ప్రజల్ని అవమాన పరచడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సినిమా జానపద జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మురళీధర్ దేశ్పాండే తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సిటి ఉపాధ్యక్షుడు పొన్నం రాజయ్య గౌడ్ ఆది వాసి కళాకారులు పాయం విజయ, మండేపూడి శమంతకమణి కోప్పల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని శుద్ధి చేయవలసిన బాధ్యత ఈ తరం కవులపైనే వుంది

**తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి...**

**ఘనంగా సురవరం ప్రతాపరెడ్డి జయంతి ముగింపు సభ...**

**బుల్లెట్ చెయ్యలేని పనులు సాహిత్యం చేస్తుంది...**

**పలువురు వక్తులు...**



సికింద్రాబాద్: ప్రస్తుతం సమాజం స్వార్థంతో నిండి పోయిందని ఈ కలుషితమైన సమాజాన్ని శుద్ధి చేయవలసిన బాధ్యత ఈ తరం కవుల పైన ఉన్నదని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో గోలుకొండ సాహితీ కళా సమితి, తెలుగు భాషా చైతన్య సమితి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సురవరం ప్రతాపరెడ్డి 129వ జయంతి ముగింపు సభ ను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. బుల్లెట్టు చెయ్యలేని పని కలం చేస్తుందని, సాహిత్యం యొక్క గొప్పతనం స్వాతంత్ర పోరాటంలో, నిజాం విముక్త పోరాటం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తెలిసి వచ్చిందన్నారు. సురవరం ప్రతాప రెడ్డి జయంతి ఉత్సవాలు ప్రభుత్వం తరఫున జరపడానికి ప్రయత్నం చేస్తానని,ఆయన పేరు పై ఉత్తమ పరిశోధకులకు, కవులకు పురస్కారాలు అందజేసేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని కృషి చేస్తానని తెలియజేశారు. తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నా రెడ్డి మాట్లాడుతూ సురవరం సురవరం ప్రతాపరెడ్డి సాహితీ సేవను తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరూ తెలుసుకునే విధంగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో వనపర్తి పట్టణంలో నూ ప్రధాన కూడలిలో ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు గాను ప్రయత్నిస్తానని తెలిపారు. సురవరం ప్రతాపరెడ్డి సబ్బండ వర్గాలకు అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప సామాజిక వేత్త అని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న లోపాలను ఆనాటి ఆయన రచనల తో సమాజాన్ని మార్చే ప్రయత్నం చేశారని, గోల్కొండ పత్రికను నడిపి ఆనాటి ప్రభుత్వాలను మార్చే విధంగా ఆయన రాతలు ఉండేవని అన్నారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులు గా తెలుగు భాషా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడే సాబ్ గోల్కొండ సాహితీ కళా సమితి అధ్యక్షులు అర్ధచంద్ర ప్రకాష్ రెడ్డి.ఉపాధ్యక్షులు గంటా మనోహర్ రెడ్డి తెలుగు భాష చైతన్య సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎడ్ల కల్లేష్, ఉపాధ్యక్షులు పబ్బేటి మల్లికార్జున లు, వ్యవహరించారు. కార్యక్రమంలో సురవరం కృష్ణ వర్ధన్, గంటా మనోహర్ రెడ్డి, ఎన్ బాలా చారి, ఏనుగు నరసింహారెడ్డి, వెలుదండ నిత్యానంద రావు, పాలడుగు సరోజినీ దేవి, నక్క శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ రాధా కుసుమ, అర్ధచంద్ర ప్రకాష్ రెడ్డి, జే చెన్నయ్య, దొరవేటి చెన్నయ్య, ప్రజ్ఞా రాజు, రామకృష్ణ చంద్రమౌళి, నాలేశ్వరం శంకరం, గజవెల్లి సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ మే 29(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద భాగ్యలక్ష్మి కాలనీ కి చెందిన కె.కిరణ్ కుమార్ తండ్రి కె.కేదారి(41) ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారుడు కె.కిరణ్ కుమార్ కు 2.00 లక్షల రూపాయలను మంజూరు చేయించి లబ్ధిదారుడికి అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్ హరీష్ పాల్గొన్నారు.



# జై హింద్ యాత్ర ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 29(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని విఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుండి కెజిఆర్ కన్వెన్షన్ వరకు నిర్వహించిన జై హింద్ యాత్ర ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్,మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ పాటు శాసనసభ్యులు,శాసనమండలి సభ్యులు, రాజ్యసభ సభ్యులతో కలిసి లికుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జై హింద్ యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు...అనంతరం కెజిఆర్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన జై హింద్ సభలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.ఆపరేషన్ సింధూర్ పై బిజెపి పార్టీ చేసిన నీచ రాజకీయ ధోరణి ప్రజలకు వివరించాలన్నారు.. దేశ సరిహద్దులో, మన దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడుతున్న సైనికులకు యావత్ దేశం అండగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్,మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి సంఘీభావం తెలుపడం జరిగింది అన్నారు.. ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ పిలుపుతో దేశ వ్యాప్తంగా చేపట్టే జై హింద్ యాత్ర సభ కుత్బుల్లాపూర్ నుండి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు..ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు,రాజ్యసభ సభ్యులు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజకవర్గల ఇంచార్జ్ లు,ఛైర్మెన్ లు,మహిళ కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, న్ స్ యూ ఐ నాయకులు, సేవదల్ నాయకులు,బీసీ సెల్ సభ్యులు, ఎస్సి సెల్ సభ్యులు,మైనారిటీ సెల్ సభ్యులు,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# ఈనెల 31న చలో గన్ పార్క్...

## ఆవిర్భావం రోజున ఉద్యమకారుల గుర్తింపు పై ప్రకటన చేయాలి
## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక చైర్మన్ గోధుమల కుమారస్వామి



సికింద్రాబాద్: తెలంగాణ ఆవిర్భావం రోజున ఉద్యమకారుల గుర్తింపుకై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని కోరుతూ ఈ నెల 31న చలో గన్ పార్క్ చేపడుతున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక చైర్మన్ గోధుమల కుమారస్వామి పేర్కొన్నారు. చలో గన్ పార్క్ కు ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ ఆ తర్వాత ఏర్పడ్డ టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించకుండా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన వారిని పక్కన చేర్చుకొని తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ ప్రభుత్వం గౌరవించకుండా వెనుకకు నెట్టి పడేశారని మండిపడ్డారు. గురువారం వేదిక కార్యాలయం నుండి ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. మలిదశ ఉద్యమంలో అనేకమంది ఉద్యమకారులు నిర్బంధాలు చిత్రహింసల గురికావడమే కాకుండా కేసుల పాలై ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను దృష్టిలో ఉంచుకొని ఉద్యమ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి రెండు వేల కోట్ల బడ్జెట్ తో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల గుర్తింపు కై చట్టబద్ధ కమిటీని వేయాలని కోరారు. 250 గజాల స్థలము, గుర్తింపు కార్డు, హెల్త్ కార్డులు, పెన్షన్ తో పాటు సంక్షేమ భద్రతను కల్పించి ఉద్యమంలో చితికిపోయిన కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఉద్యమ సమయంలో బనాయించిన అన్ని రకాల కేసులను రద్దు చేయాలని కోరారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ డివిజన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, సింగరేణి ఓపెన్ కాస్ట్ లను రద్దుచేసి భూగర్భ గనులను పెంచి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. విభజన హామీ చట్ట ప్రకారం బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# వానాకాలం ప్రారంభం అవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలి

### :- యాదాద్రి భువనగిరి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- వానాకాలం ప్రారంభం అవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... వానాకాలం మదలైనందున్న సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకంటే ముందే అన్ని పాఠశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శానిటేషన్ చేయించాలన్నారు. డ్రైనేజీలు వాగులు వంటివి పొంగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులలో మలేరియా, డెంగ్యూ, విరేచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులకు అవసరమైన ఔషధాలు, పరీక్షా కిట్లు, ఇతర సామాగ్రి నిల్వ చేయాలని సూచించారు. అలాగే గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలనీ, అన్ని పాఠశాలలు, కార్యాలయాలు మరియు ప్రభుత్వ భవనాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి వాటిని శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దోమల కుట్టకుండ నీటి నిల్వ ఉంచకుండా తొలగించాలన్నారు. అలాగే సబ్ యూనిట్ ఆఫీసుర్లు అందరు సమయానికి ఫాగింగ్, స్ప్రే లాంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కీటకాల ద్వారా వ్యాపించే వెక్టార్ బోర్న్ డిసీజెస్ ఐన మలేరియా, డెంగ్యూ, చికె న్ గున్య, జికా వైరస్, ఫైలేరియా మరియు జపనీస్ ఎన్సెఫలైటిస్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆశా, ఏఎన్ఎమ్, ఆంగన్వాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక సంఘాలు కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వ్యాధుల నివారణపై ఆరోగ్య విద్య ఇచ్చే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తాగునీటి మూలాల పరిశుభ్రత, క్లోరినేషన్, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో పంచాయితీలు, గ్రామ నీటిపారుదల శాఖలు చురుకుగా వ్యవహరించాలన్నారు. నీటి శాంపిళ్లను పరీక్షించి వాటిలో క్లోరిన్ స్థాయిలు, బ్యాక్టీరియా ఉనికిని నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రజల ఆరోగ్యం మరియు భద్రతకు సంబంధించి వర్షాకాలాన్ని సురక్షితంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలందరూ ప్రభుత్వ సూచనలను పాటించి, తమ చుట్టూ పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. యం. మనోహర్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు జిల్లా 24 గంటల క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది తెలియచేసారు. ప్రవాహ ప్రాంతాల్లో తగిన హెచ్చరికలు పెట్టాలని సూచించారు. అలాగే జిల్లా కేంద్రం లో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూములు ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియచేసారు. ఈ సందర్భంగా జిల్లా లోని సంబందిత శాఖలు ఐన మున్సిపాలిటీలు, పంచాయతీలు, విద్యాశాఖ, బీసీ/ఎస్సీ/గిరిజన సంక్షేమ శాఖలు, %×జణూ%, పంచాయతీరాజ్, %=ఔో% తదితర శాఖలు తమ తమ స్థాయిలో సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తో సమన్మయం తో వాటిని అమలు చేయాలని కోరడం జరిగింది. ప్రతి శాఖ వారి సిబ్బంది, విద్యార్థులు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిపిఓ సునంద, ఆర్ డ బ్ల్యూఎస్ ఈఈ కరుణాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## జూన్ 6వ తేదీన ఆలేరు నియోజకవర్గానికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : జూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంబంధించిన స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో పరిశీలించారు.. సంబంధిత అధికారుల తో సభ స్థలంలో హెలి ప్యాడ్, సభ స్థలం, పార్కింగ్, స్థలాలను కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్ట్ 700కోట్ల తో, మెడికల్ కాలేజ్ 183కొట్లతో, ఇంటిగ్రేటెడ్ స్కూల్ 200కోట్లతో , వేద పాఠశాల 23కోట్ల తో , కొలనుపాక, కాల్వపల్లి, కాల్వర్టులు 15కోట్లతో, మోటకొండూరు మండల ప్రభుత్వ కార్యాలయలు 10కోట్లతో , గోదాములు,కు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. జూన్ 6వ తేదీన నిర్వహించే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు,తుమ్మల నాగేశ్వరరావు,కోమటి వెంకటరెడ్డి గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్,గారు హాజరువుతున్నారని ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి సుమారు 50 వేల మందితో పెద్ద ఎత్తున్న తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో సభ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు.

## డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు కెటాయించాలని జోనల్ కమిషనర్‌కు వినతి

### కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



కూకట్‌పల్లి, మే 29(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని పెండింగ్ లో ఉన్న పనులకు నిధులు కెటాయించాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ తో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ముఖ్య ప్రాధాన్యతలను గుర్తించి బస్తీలు, కాలనీలో అభివృద్ధి పనులకోసం నిధులు కెటాయించాలని జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ ను కోరారు. అదేవిధంగా బాలానగర్ లో పెండింగ్ లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి, దాసరి బస్తీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, దిల్ కుష్ నగర్ లో స్ట్రోమ్ వాటర్ డ్రైన్, వివిధ ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు నిధులు కెటాయించి త్వరితగతిన పనులు ప్రారంభించాలని వినతి పత్రం ద్వారా జోనల్ కమిషనర్ ను కార్పొరేటర్ రవీందర్ రెడ్డి కోరారు.



## కొండా దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపించిన కాంగ్రెస్ నాయకులు

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 29 : కొండా దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా 34,డివిజన్ శివనగర్ రామాలయంలో కాంగ్రెస్ నాయకులు శ్రీరాం రాజేష్ మరియు పగడాల సతీష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని కొండా దంపతుల పేర్ల పైన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నవీన్ రాజ్ మాట్లాడుతూ పార్వతి పరమేశ్వరుల వంటి కొండ దంపతులకు ఆ భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాలు ప్రసాదించాలని ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్,బత్తుల నవీన్ కుమార్,పానాకాని సంతోష్ యాదవ్,బుక్కరాజు మాధవి,దేవర్ల జంపా, వడ్డేపల్లి సతీష్ కుమార్,బూర హరి,జయ స్వప్న,శ్రీలత, ప్రియదర్శిని, అపర్ణ,కూచన రజిత రాంప్రసాద్,కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మార్కండేయ స్వామి గుడి నిర్మాణం కోసం విరాళా సేకరణ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: మార్కండేయ స్వామి గుడి నిర్మాణం కోసం విరాళా సేకరణ చేయడం జరిగింది ప్రతి గడపగడపకు పోవడం జరిగింది వారు స్వామి వారి కృపా కటాక్షాలతో సాధారణంగా ఆహ్వానించి పద్మశాలి కుల బాంధవులు విరాళాలు ఇవ్వడం జరిగింది వారికి వారి కుటుంబానికి శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా శుభం కలగాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా కలగాలని కోరుకుంటున్నాం జై మార్కండేయ ఓం నమశ్శివా ఈ యొక్క కార్యక్రమం సేవలో పాల్గొన్న పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మరియు కార్యవర్గం మరియు అఖిలభారత అన్న సత్రం సహకారాలతో ముందుకు పోవడం జరుగుతుంది జై మార్కండేయ ఓం నమశ్శివా

# బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

### యాదాద్రి భువనగిరి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడం కోసం జూన్ 6వ తేదీ నుండి జరిపే ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమం లో బాగంగా సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చేపట్టిన విభిన్న కార్యక్రమాల వల్ల ఈ సంవత్సరం 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విషయం తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. ఫలితాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న డిజిటల్ విద్యా బోధన,సుశిక్షితులైన ఉపాధ్యాయులు , మధ్యాహ్న సన్న బియ్యం భోజన పథకం మరియు కల్పిస్తున్న వసతులను సమాజానికి వివరించే ప్రయత్నం చేయాలని అన్నారు. జూన్6 న జరిగే గ్రామ సభను ప్రతి ఆవాస ప్రాంతంలోని వారందరికీ సమాచారం అందించి భాగస్వాములను చేయాలని కోరారు. బడి బాటలో భాగంగా నిర్వహించే అన్ని రోజు వారీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 7 నుండి 10 వరకు:ఇంటింటి ప్రచారం, అంగన్వాడీ కేంద్రాల సందర్శన,బడి బయటి పిల్లల గుర్తింపు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు,నమోదు పత్రాల పంపిణీ..జూన్11:పాఠశాలకు సంబంధించిన అన్ని వర్గాలతో సమావేశం నిర్వహించి చర్చిండం.

జూన్12:స్వాగత దినోత్సవం,అమ్మ ఆదర్శ పాఠశాల దినోత్సవం, తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం..జూన్13:సామూహిక అక్షరాభ్యాసం, బాల సభ నిర్వహణ

జూన్16: ఎఫ్.ఎల్.ఎన్.రోజు, అభ్యసనాభివృద్ధి కార్యక్రమం

జూన్17:ప్రత్యేక అవసరాల పిల్లల దినోత్సవం, బాలికా విద్యా దినోత్సవం జూన్18:వన మహోత్సవం మరియు డిజిటల్ విద్యా బోధన దినోత్సవం జూన్19:ఆట పాటల దినోత్సవం పై కార్యక్రమాలను జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ. ఓ.శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వైద్యశాఖ అధికారి ఎం.మనోహర్, సంక్షేమ అధికారులు నరసింహారావు, యాదయ్య,వసంత కుమారి,సీ.ఎం . ఓ. పెసరు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అధికార కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి

### :- మాదిగల జేఏసీ డిమాండ్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రం ప్రజా ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న మంత్రి పదవిలో దళితులలో ఎక్కువ జనాభా కలిగి ఉన్న మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా మాదిగ జేఏసీ పక్షాన డిమాండ్ చేస్తూ గురువారంరోజు స్థానిక ఎస్వీ హాల్లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొని మాదిగ జేఏసీ నాయకులు మాట్లాడారు. ఎస్సీ కులాల్లోని ఒక శాతం ఉన్నవారికి మంత్రి పదవి ఇచ్చి మాదిగల కి అన్యాయం చేసి ఎస్సీలలో ఎక్కువగా ఉన్న జనాభా 40 లక్షల జనాభా గల మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వానికి మాదిగల డిమాండ్ ను నెరవేర్చవలసిందిగా కోరుతున్నామన్నారు. ఎస్సీ లో ఉన్న మాల కులాలనుకే రెండో పదవులు కట్టబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం డిప్యూటీ సీఎం స్పీకర్ మరియు నాగర్ కర్నూల్ పెద్దపల్లి లోక్సభ ఎంపీ అభ్యర్థులు మాలకే ఇచ్చింది కాబట్టి కాంగ్రెస్ అధినాయకత్వం కి ఈసారి మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాదిగ జేఏసీ నాయకులు బట్టు రామచంద్రయ్య మాదిగ, బర్రె సుదర్శన్ మాదిగ, నాగరం అంజయ్య మాదిగ, బండారు రవివర్ధన్ మాదిగ, ఇటుకల దేవేందర్ మాదిగ దుబ్బా రామకృష్ణ మాదిగ,నల్ల కృష్ణ మాదిగ,కోట పెద్ద స్వామి మాదిగ, చిలువేర్ రమేష్ మాదిగ, కోళ్ల జాంగిర్ మాదిగ తదితర లు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ గురుకులం మంజూరు హర్షణీయం

## సీఎం,డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే పటాలకు పాలభిషేకం

తొర్రూరు, మే 29 వాయిస్ టుడే : పాలకుర్తి నియోజకవర్గానికి ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని మంజూరు చేయడం హర్షణీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలను ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లా చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బిడ్డలకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వంలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నియోజకవర్గ అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డిలు 18 నెలల కాలంలోనే వందల కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేకల కుమార్,చెవిటి సధాకర్,పింగిలి ఉష,బూర్గుల ప్రశాంతి, బిక్షం గౌడ్,దొంగరి శంకర్,నల్లపు రాజు, వెన్నెం సోమిరెడ్డి,సహదేవ్,ఇమ్మడి శ్రీనివాస్,రాజేష్ యాదవ్,ప్రవీణ్ యాదవ్,రమేష్ నాయక్,మహేష్ యాదవ్, బానోత్ సాగర్, గిరిధర్,వెలుగు మహేశ్వరి,తాటికాయల రాణి, అనిత,నల్ల మాస మహేష్,చిదిరాల రవి, వెంకటయ్య, అభిరామ్,రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

తొర్రూరు, మే 29 వాయిస్ టుడే : తొర్రూర్ మండలంలోని మన గ్రోమోర్ , పద్మావతి ఫర్టిలైజర్ పెస్టిసైడ్ సీడ్ దుకాణాలలో కలెక్టర్ ఆదేశం మేరకు గురువారం జాయింట్ తనిఖీలు నిర్వహించారు. పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి డి రామ్ నర్సయ్య, ఎస్సై ఉపేందర్ ఎరువుల, విత్తనాల దుకాణాలు తనిఖీ చేయడం జరిగింది .ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే సంబంధిత వ్యక్తులపై పీడి యాక్ట్ నమోదు చేస్తామని, గుడ్డ సంచులలో విత్తనాలను అమ్మ రాదని,విత్తనం అమ్మిన ప్రతి రైతుకి రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని, అలాగే రైతులు లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు తీసుకోవాలని, విత్తనాలు తీసుకున్నప్పుడు బిల్ తప్పనిసరిగా తీసుకొని ఆ బిల్ పంట కాల ముగిసే వరకు భద్రపరుచుకోవాలని, అనుమతి లేని వ్యక్తుల వద్ద విత్తనాలు తీసుకోకూడదని, గ్రామాలలో ఎవరైనా ఇంటి వద్దకు వచ్చి గుడ్డ సంచులలో సంచులలో విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయవద్దని సూచించారు. స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్కులు తప్పనిసరిగా నమోదు చేస్తూ రైతులకు గడువు ముగిసిన విత్తనాలు అమ్మిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంబంధిత విత్తన షాపుల యజమానులు రైతులు పాల్గొన్నారు.



## మానవ హక్కుల పరిరక్షకుడు మంగళపెల్లి హుస్సేన్‌ను సన్మానం చేసిన మాజీ ఎంఎల్ఎ నన్నపనేని నరేందర్

తొర్రూర్ వాయిస్ టూడే మే 29: మాజీ ఎంఎల్ఎ తూర్పు నియోజక వర్గం నన్నప్పునేని నరేందర్ నివాస గృహం లోనేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్ కు సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,తెలుగు రాష్ట్రాల లో ప్రజల కు సామాన్య ప్రజల కు న్యాయం చేస్తూ నిరంతర ప్రజా సమస్యల ను పరిష్కరిస్తున్న ఆర్గనైజేషన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజషన్ అన్ని, అన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్స్ గొల్లపల్లి మహేష్,ఏ తరాజు నాగరాజు,వరంగల్ జిల్లా తరిగొప్పుల శంకర్,భూక్య వినోద్,రవి,నర్సింగు,ధనుంజయ్,రమేష్,మహేష్,తదితరులు పాల్గొన్నారు,

## మానవత్వం చాటుకున్న (రెవిన్యూ ఉద్యోగులు) జూనియర్ అసిస్టెంట్లు జాన్ పాషా, కర్ణా








ముదిగొండ మండలం మే 29 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని చిరుమర్రి గ్రామం వద్ద న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన పూరేటి రాకేష్ 21 సం" కూలీ పని రీత్యా చిరుమర్రి వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆటో తగిలి కాలికి చేతికి తీవ్ర గాయాలు అయ్యాయి ఈ సంఘటన గమనించిన రెవిన్యూ ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ జాన్ పాషా, కర్ణా పత్రికా విలేకరికి ఫోటో పంపి సమాచారం అందించి అంబులెన్స్ కి కాల్ చేసి వచ్చే వరకు ఉండి అంబులెన్స్ లో దగ్గర ఉండి మరీ గాయపడిన బాధితుడిని అంబులెన్స్లో ఎక్కించి ప్రథమ చికిత్స చేయించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా న్యూ లక్ష్మీపురం గ్రామంలో అంబులెన్స్ ఆపి తల్లి తండ్రులతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.. అంతరించిపోతున్న మానవతా విలువలు.. సుమారు సంఘటన జరిగి 40 నిమిషాలు దాటిన చూసిన వాళ్ళు మాకెందుకులె అన్నట్లు వెళ్తున్నా వల్లభి నుంచి ముదిగొండ తహశీల్దార్ కార్యాలయానికి వెళ్తూ మార్గ మధ్యలో ఆగి న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన యువకుడు అని తెలుసుకుని వాయిస్ టుడే విలేకరికి ఫోటో పంపి దగ్గర ఉండి బాధితుడిని అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన రెవిన్యూ ఉద్యోగులు జూనియర్ అసిస్టెంట్ జాన్ పాషా,కర్ణా కి యువకుడి తల్లి తండ్రులు గ్రామస్తులు రెవిన్యూ సేవల్లోనే కాక సామాజిక సేవలో ముందున్న జూనియర్ అసిస్టెంట్ల కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ధాన్యం తరలింపుకు వాహనాల ఏర్పాటు

## తొర్రూరు తహసిల్దార్ జి శ్రీనివాస్



తొర్రూరు, మే 29 వాయిస్ టుడే : మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పెట్టి సిద్ధంగా ఉన్న చోటుకు వాహనాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని తొర్రూరు తహసిల్దార్ జి శ్రీనివాస్ తెలిపారు. గురువారం రెవెన్యూ సిబ్బంది ఆర్టీవో సిబ్బంది సంయుక్తంగా పాల కేంద్రం దగ్గర తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా తొర్రూరు తహసిల్దార్ మాట్లాడుతూ తొర్రూరు మండలం లోని పలు గ్రామాలలోనీ కొనుగోలు కేంద్రాలలో వాహనాలు కొరత ఉండడంతో పాలకేంద్రం చోట తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి అవసరం ఉన్న కొనుగోలు కేంద్రానికి తరలించి రైతుల ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నామని అన్నారు. గురువారం చీకటాయపాలెం, వెలికట్ట, చర్లపాలెం, అమ్మాపురం, గుర్తూరు, గోపల గిరి, నాంచారి మడూర్, హరిపిరాల గ్రామాలకు 15 లారీలు రెండు డీసీఎంలను తరలించి కాంటాలు పెట్టిన ధాన్యాన్ని మిల్లులకు తరలించామన్నారు. పాల కేంద్రం దగ్గర ఆర్టీవో సిబ్బందితో తిష్ట వేసి ఖాళీగా వస్తున్న లారీలు డీసీఎంలను కొనుగోలు కేంద్రాలకు తరలించామని సహకరించిన డీసీఎం లారీ డ్రైవర్లు ఓనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా కాంటాలు పెట్టి సిద్ధంగా ఉండి వాహనాలు లేకపోతే వెంటనే మాకు తెలియజేస్తే వాహనాన్ని అరేంజ్ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) బషీర్, రెవెన్యూ సిబ్బంది యశ్వంత్, దూగుంట్ల శ్రీనివాస్, ప్రశాంత్, సుధాకర్, రమేష్, ఆర్టీవో సిబ్బంది వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలలో ఇక్కడ కూడా జాప్యం లేదు

**వేగవంతంగా ధాన్యం కొనుగోలు**

**కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న బి ఆర్ఎస్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 29: బోయిన్పల్లి మండలంలోని కొనుగోలు కేంద్రాలను ఇక్కడ కూడా జాప్యం జరగడంలేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎక్కడ కూడా కొనుగోలులో జాప్యం జరగడంలేదని కావాలనే మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కాంగ్రెస్ పై బురద జల ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ కొనుగోలను వేగవంతం చేస్తున్నారన్నారు. అనంత పల్లి లో కొనుగోలు సెంటర్లో కాకుండా వ్యవసాయ భూమిలో రైతులు వరి ధాన్యాన్ని పోసుకున్నారని వర్షాలు చేయబట్టి నానాయని ప్రభుత్వం చివరి గింజ వరకు కొంత మంది చెప్తున్న బిఆర్ఎస్ నాయకులకు సోయిలేకుండా మాట్లాడుతున్నారు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇస్తానుసారంగా కేసులు పెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బెదిరించమని అవన్నీ అట్టి మాటలని అన్నారు. నెల ముందే వర్షాలు రావడంతో కొత్త ఇబ్బంది అవుతుందని అన్నారు. కానీ చివరి గింజ వరకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును విమర్శిస్తే స్థాయి సుంకే రవిశంకర్ కు లేదని అన్నారు.



## బోయినపల్లి మండలం వరదవెల్లి ఆమ్లెట్ గ్రామం రాజన్న పేట ఇండ్లపై విచారం జరిపిన డిఎల్పిఓ నరేష్ విచారణ స్పెషల్ ఆఫీసర్ మహేష్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 29 : బోయినపల్లి మండలం అనుబంధ గ్రామమైన రాజన్నపేటలోని 9 ఇండ్ల పరిహారంపై వరదవెల్లి గ్రామపంచాయతీలో అధికారులు విచారణ జరిపారు. ఈ సందర్భంగా వరదవెల్లి గ్రామస్తులు మాట్లాడుతూ రాజన్నపేటకు చెందిన 9 ఇండ్లకు మధ్య మానేరు జలశంలో ముంపుల గురైన 12 గ్రామాలతోనే డబ్బులు తీసుకున్నారని మళ్ళీ బై నెంబర్లతో ఒక కోటి 85 లక్షల రూపాయలు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు విచారణకు వచ్చినట్లు తెలిపారు. రెండవసారి ఇండ్లకు డబ్బులు తీసుకోకుండా చూడాలని అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. దీనిపై డిఎల్పివో నరేష్ వివరణ అడగగా రాజన్నపేట గ్రామానికి చెందిన కొంతమందికి ముంపు గ్రామం కావడంతో డబ్బులు రాలేదని కోర్టుకెళ్లారని ఇదే విషయమై వరదలు గ్రామస్తులు బై నెంబర్లతో మళ్లీ డబ్బులు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి కార్యదర్శులను పిలిపించి విచారణ చేపడుతున్నామని కాగా గ్రామస్తులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో విచారణను వాయిదా వేసినట్లు తెలిపారు డీఎల్పిఓ నరేష్ తో పాటు సిరిసిల్ల తాసిల్దార్ మహేష్ బోయిన్పల్లి మండల పంచాయతీ అధికారి శ్రీధర్ తదితరులు ఉన్నారు.



## నిర్విరామంగా కోనసాగుతున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 29: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు- అన్నదాతల అవగాహన కార్యక్రమం " ను బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. బోయినపల్లి మండలం మనువాడ గ్రామం లో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ఎం.సంపత్ కుమార్ మరియు కె.భవ్య శ్రీ , మండల వ్యవసాయ అధికారి కె.ప్రణీత, మండల ఉద్యాన అధికారి సిహెచ్ లోకేష్, ఆయిల్ పామ్ సాగు ప్రతినిధులు ప్రేమ్ సాయి రెడ్డి, శ్రీకాంత్ పాల్గొని రైతులకు అధిక దిగుబడుల కొరకు చేపట్టాల్సిన అధునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ఆరు అంశాలు అనగా తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించుకోవాలని, అవసరం మేరకు రసాయనాలను వినియోగించుకుని నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, రశీదులను భద్రపరచుకోవడం ద్వారా కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చని, సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు నీటిని అందించాలని, పంట మార్పిడి పాటించడం ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అందరూ చెట్లను పెంచాలని అవగాహన కల్పించారు. వీటితో పాటు వరిలో వివిధ రకాల నూతన వంగడాలు, కూరగాయల సాగు, పంటల్లో చీడ పీడలు నివారణ చర్యలు వివరించారు.. రైతులు తమ తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రవళి, విద్యార్థులు ముకేష్, జాస్మిన్ మరియు మనువాడ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం 2వ వార్డు ఇన్చార్జి నియామకం ,,

హుజూర్ నగర్ మే 29 (వాయిస్ టుడే): జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డ్ ఇన్చార్జిగా కొత్తూరి బ్రహ్మాచారి ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు గురువారం పట్టణంలోని బీసీ భవన్లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తి అవుతున్న అనేక కులాలు నేటికీ అసెంబ్లీ పార్లమెంట్ లో కి అడుగుపెట్టలేదన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. గడపగడపకు బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివరిస్తూ వారిని చైతన్య పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు గారు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, , పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వర్లు హుజూర్నగర్, వార్డు ఇన్చార్జులు యుగంధరాచారి, శెట్టి శ్రీనివాస్, కోలపాటి వెంకటేశ్వర్లు, కర్నే కృష్ణ, అన్నదానం గోపి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ సమాచారం కోసం బెదిరించే వారిని లెక్క చేయవద్దు

**గోప్యత గల కంపెనీ డాక్యుమెంట్లను బయటి వారికి ఇస్తే కఠిన చర్యలు**

**బెదిరింపులకు, ఒత్తిడికి గురి చేసే వారి సమాచారం యాజమాన్యానికి తెలియజేయండి**

**సింగరేణి ఉద్యోగుల అధికారులకు సింగరేణి డైరెక్టర్ (పీపీ అండ్ పర్సనల్ ) సూచన**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే29: సింగరేణి సంస్థకు సంబంధించిన గోప్యనీయ సమాచారాన్ని తమకు ఇవ్వాల్సిందిగా కొందరు వ్యక్తులు కంపెనీ ఉద్యోగులని, అధికారులని బెదిరిస్తున్నట్లు, ఒత్తిడికి గురి చేస్తున్నట్లు తెలుస్తోందని, ఇటువంటివారు ఏ స్థాయిలో ఉన్న వారైనా లెక్క చేయాల్సిన అవసరం లేదని, కంపెనీకి సంబంధించిన సమాచారాన్ని, కానీ డాక్యుమెంట్లను కానీ ఇతరులెవ్వరికీ ఇవ్వకూడదని సంస్థ డైరెక్టర్ పి పి పర్సనల్ గురువారం నాడు ఒక సర్క్యులర్ లో పేర్కొన్నారు. కీలకమైన శాఖల్లో ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు తమ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా ఉండాలని, గోప్యత పాటించాలని, బయటి వ్యక్తుల బెదిరింపులు లేదా ఒత్తిడులకు లోనై, కీలక సమాచారాలను, డాక్యుమెంట్లను ఇతరులకు అందజేయడం దుష్ప్రవర్తనగా భావించటం అవుతుందని హెచ్చరించారు. ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. గోప్యత గల సమాచారం కోసం డిమాండ్ చేస్తూ, ఒత్తిడి చేసే వ్యక్తుల సమాచారాన్ని యాజమాన్యానికి తెలియజేయాలని, ఈ విధంగా ఫిర్యాదు చేసే వారి సమాచారం బయటకు వెల్లడి కాకుండా కంపెనీ జాగ్రత్త వహిస్తుందని, బెదిరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

ఈ హెచ్చరిక తర్వాత కూడా ఎవరైనా కంపెనీ యొక్క కీలకమైన, గోప్యనీయ సమాచారాన్ని బయటకు వెల్లడించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఆదేశించారు. అలాగే కంపెనీలో వివిధ కింది శాఖల నుండి పై శాఖల వారికి పంపించే నోట్ ఫైల్స్, ముఖ్యమైన పత్రాలను అత్యవసర సందర్భంలో కంపెనీ మెయిల్ ద్వారా పంపించవచ్చని, కానీ వాట్సాప్ ద్వారా మాత్రం పంపించకూడదని మరొక సర్క్యులర్ లో డైరెక్టర్ పా హెచ్చరించారు. వాట్సప్ ద్వారా పంపిస్తున్న సమాచారం ఇతరులకు లీక్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి దీనిని కంపెనీ నోట్ ఫైల్స్, సమాచార ఫైల్స్ పంపించడానికి వినియోగించవద్దని ఆయన ఆదేశించారు.

## ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

### యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాతా

భద్రాచలం, మే 29 (వాయిస్ టు డే) తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు యుటిఎఫ్ ఆధ్వర్యం లో గురువారం ప్రచార జాతా ప్రారంభించారు. స్థానిక అంబెడ్కర్ సెంటర్ లో యు టి ఎఫ్ సీనియర్ నాయకులు పి. లక్ష్మి నారాయణ జాతా ను ప్రారంభించారు. జాతా ను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్, యూనిఫాం దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగి జావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహద పడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు.

గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు ఈరోజు నుండి జూన్ 5 వరకు ప్రచారం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,

చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలిపారు.

# కాకతీయ మెగా టెక్స్టైల్ అభివృద్ధి సమీక్షా సమావేశం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య శారదా



వరంగల్ (వాయిస్ టుడే ) మే 29 :వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం డైరెక్టర్ అఫ్ టెక్స్టైల్స్ ధరణికాంత్ తో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారధ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిలో భాగంగా సమీక్ష నిర్వహించడం జరిగింది.

ఈ సమీక్ష సమావేశానికి కె యం పి టీ జోనల్ మేనేజర్ తో పాటు హార్టికల్చర్, ఫారెస్ట్, డి ఆర్ డి ఓ , జిఎం ఇండస్ట్రియల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఎలక్ట్రిసిటీ శాఖల, ఉపాధి కల్పన శాఖ అధికారులతో పాటు కిటెక్స్ యంగ్ వన్ గణేష్ ఎకోటెక్ పరిశ్రమల యజమాన్యంతో సమీక్ష నిర్వహించి ఆయా శాఖలు చేయవలసిన పనులపై రివ్యూ నిర్వహించడమైనది.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి, ఉద్యోగ అవకాశాల సృష్టికి, మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇది టెక్స్టైల్ రంగంలో సమగ్ర మౌలిక సదుపాయాలను అందించడంతో పాటు, మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కూడా ముందుంది. ప్రభుత్వం, పరిశ్రమలు, మరియు స్థానిక వృత్తిదారుల సహకారంతో ఈ పార్క్ దేశంలో మోడల్ టెక్స్టైల్ పార్క్గా గుర్తింపు పొందుటకు కృషి చేయాలని అన్నారు.సంబంధిత శాఖల అధికారుల నుద్దేశించి మాట్లాడుతూ గ్రీన్ కవర్ ఏర్పాటుకు ఫారెస్ట్ మరియు హార్టికల్చర్ అధికారులు కో ఆర్డినేషన్ తో త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డి ఆర్ డి ఏ నుండి మహిళలకు టైలరింగ్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగిందని మొత్తం 6 బ్యాచ్ లుగా తయారు చేసి ఇప్పటివరకు నాలుగు బ్యాచ్ లకు ట్రైనింగ్ పూర్తయిందని, ఇంకాను రెండు బ్యాచ్ లకు ట్రైనింగ్ జరుగుతుందని పేర్కొన్నారు.కాకతీయ టెక్స్టైల్ పార్కులో భూమి కోల్పోయిన భూ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల కూడా లేఅవుట్ అనుమతులు మరియు మౌలిక సౌకర్యాలు కల్పించుటకు జోనల్ మేనేజర్ గారిని ఆదేశించడమైనది. అనంతరం కూడా అనుమతులు అనంతరము రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించుటకు సంబంధిత తాసిల్దార్ మరియు జోనల్ మేనేజర్ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించడమైనది. డైరెక్టర్ ఆఫ్ టెక్స్ టైల్ ధరణి కాంత్ మాట్లాడుతూ ఈ కాకతీయ మెగా టెక్స్టైల్ ఇండస్ట్రియల్ లో ఎలాంటి ఉపాధి కల్పించవచ్చు అవి ఎలాంటి అర్హతలు కలిగి ఉండాలి అనే దానిపైన అవేర్నెస్ అవసరం అని అట్టి పోస్ట్ ల నియామకం చేయుటకు లోకల్ నిరుద్యోగ యువతకు ట్రైనింగ్ ఇచ్చినట్లయితే నిరుద్యోగము సమస్యను కొంతవరకు నిర్మూలించగలరని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కే ఎంపిటి జోనల్ మేనేజర్ స్వామి గీసుకొండ తాసిల్దార్ రియాజుద్దీన్, సంగం తాసిల్దార్ రాజ్ కుమార్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజలే టార్గెట్

### ప్రజల రక్తం తాగుతున్న వడ్డీ వ్యాపారులు

**దాదాపు రోజుకు పది రూపాయల వడ్డీ ప్రజల అవసరాలను అవకాశంగా వాడుకుంటున్న వైనం**



వాయిస్ టుడే ప్రతినిధి మే 29 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో వడ్డీ వ్యాపారులు రోజురోజుకు చెలరేగిపోతున్నారు పేద ప్రజల రక్తాన్ని పిలుస్తూ వారి యొక్క అవసరాన్ని అవకాశంగా మలుచుకొని దాదాపు పది రూపాయల వడ్డీని పేద ప్రజల నుండి ముక్కుపిండి వసూలు చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు హుస్నాబాద్ పట్టణంలో దాదాపు రెండు మూడు కేంద్రాలుగా ఏర్పడి దాదాపు 5 నుంచి ఆరుగురు వ్యక్తులు ప్రజలను మొట్టమొదలు తక్కువ వడ్డీకి పైసలు ఇస్తామని కార్లు బైకులు ఇతర వాహనాలను కుదువ పెట్టుకుని పైసలు ఇచ్చి కొద్దిరోజుల తర్వాత తిరిగి అప్పు చెల్లించేటప్పుడు పది రూపాయల వడ్డీ అయితేనే తీసుకుంటామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అంతేకాకుండా కుల సంఘాల దగ్గర వీరంతా రింగుగా నిలబడి ప్రజలకు వివిధ రకాలుగా అప్పులిచ్చి అప్పటిదాప్పుడు అధిక వడ్డీ తీసుకొని ప్రజల యొక్క రక్తాన్ని తాగుతున్నారు అసలు హుస్నాబాద్ పట్టణంలో ప్రైవేట్ ఫైనాన్స్ మరియు లైసెన్స్ లేని చిట్టీల దందా రోజురోజుకు వారి యొక్క పంజా విసురుతో జనాలను వారి యొక్క అవసరాలను అవకాశంగా తీసుకొని ప్రజలను నానా ఇబ్బంది పెడుతున్నారు హుస్నాబాద్ పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది ఈ ఇబ్బందుల వలన సామాన్య ప్రజలు వారి యొక్క ఆస్తిపాస్తులను కూడా అమ్ముకొని వారు అడిగినంత సొమ్ము ఇచ్చి వారి యొక్క వస్తువులను కాపాడుకుంటున్నారు అంతేకాకుండా వారం చిట్టిల దందా కూడా హనుమకొండ నుంచి హుస్నాబాద్ ప్రాంతంలో వారం చిట్టి పైసలు ఇచ్చి అధిక వడ్డీ తీసుకుంటూ ప్రతివారం వసూలు చేసుకుంటూ ప్రజల యొక్క అవసరాలను అవకాశంగా చేసుకుని వారిని పీడిస్తున్నారు ఒకసారి ఈ ఊబిలోకి దిగితే వారు చెప్పినట్టు వినాల్సిందే లేకపోతే ఇండ్ల ముందు గొడవ చేస్తామని కొడతామని భయభ్రాంతులకు గురి చేసుకుంటూ అధిక వడ్డీ తీసుకుంటూ వారి యొక్క వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసుకుంటున్నారు ఇకనైనా అధికారులు మేల్కొని హుస్నాబాద్ పట్టణంలోని ఫైనాన్స్ వడ్డీ వ్యాపారుల ఆగడాలని అరికట్టి ప్రజలను వారి యొక్క భారీ నుండి కాపాడాలని హుస్నాబాద్ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

**పోలీసు తనిఖీలు ప్రజల రక్షణ కోసం.**

**జరిమానాలు శిక్ష కాదు, రోడ్డు భద్రత నియమాలు పాటించడం కోసమే.**

**.... కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**



సూర్యాపేట, మే29 వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజల రక్షణ, భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేస్తున్నాము అని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ప్రకటనలో తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో వాహనదారులు రహదారి భద్రత జాగ్రత్తలు పాటించాలని ముందస్తు జాగ్రత్తల వల్ల రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా గమ్యాన్ని చేరుతారని అన్నారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించి వాహనాల నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తూ జరిమానా విధిస్తున్నాము, ఈ జరిమానా అనేది మార్పు కోసమే అని ఎస్పీ గారు తెలిపారు. ఒకరి తప్పు, నిర్లక్ష్యం వల్ల మరొకరు రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడుతున్నారు, కావున ప్రతిఒక్కరూ రోడ్లపై అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. గత ఐదు నెలల కాలంలో నిభంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న 1,25,000 వాహనాలపై జరిమానా విధించాము, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 6500 మందిపై కేసులు నమోదు చేశామన్నారు.

**పోలీసు సూచనలు**

– వాహనాలు వేగంగా నడపవద్దు. – మద్యం మత్తులో వాహనాలు తోలవద్దు.
– ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వాహనాలు నిలుపవద్దు.
– తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు.
– వాహన పరిమితికి మించి రవాణా చేయవద్దు.– ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి.– లైసెన్స్ కలిగి ఉండాలి.– హెల్మెట్ ధరించాలి.– పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు.– మలుపల వద్ద ఇండిగేటర్ ఉపయోగించాలి.– వాహనం మంచి కండిషన్ లో ఉండాలి.– అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ లు ఉపయోగించవద్దు.– ఎక్కువ సేపు డ్రైవింగ్ చేయవద్దు, ఎక్కువ దూరం ప్రయాణిస్తే మార్గం మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి– నిద్రావస్థలో డ్రైవింగ్ చేయవద్దనీ ఎస్పీ కోరారు.



## తిరుకోటి సూర్యనారాయణ, జనరల్ మేనేజర్ (సివిల్) కి సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే29: కొత్తగూడెం జిఎం ఆఫీస్ కార్యాలయం నందు ఈ నెల అనగా మే, 31న పదవి విరమణ పొందుతున్న జిఎం (సివిల్) తిరుకోటి సూర్యనారాయణ ని పదవి విరమణ పొందుతున్న సందర్భంగా, ఘనంగా పుష్పగుచ్చంతో శాలువా లతో కొత్తగూడెం ఏరియా అధికారులు జిఎం కార్యాలయంలోని అధికారులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ తిరుకోటి సూర్యనారాయణ, జనరల్ మేనేజర్ (సివిల్) కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడడం జరిగింది. వారు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని వారు చేసిన సేవలు మరువలేనివని అంకితభావంతో పనిచేసి, అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు, ఎస్.ఓ.టు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజెనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే హన సుమలత, డిజిఎం(ఐఈ) ఎన్. యోహాన్, ఏజెంట్ పద్మావతి ఖని బి రవీందర్, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఏరియా స్టోర్ ఇంచార్జ్ లక్ష్మణమూర్తి, ఇంచార్జ్ పర్చేస్ డిపార్ట్మెంట్ బి.మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, ఎస్.ఓ.ఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, మెడికల్ ఆఫీసర్ ఎం. పరశురాములు ఐటీ మేనేజర్ శేషశ్రీ, ఇంచార్జ్ ఆర్.సి.హెచ్. పి ఎస్.కే. కరిముల్లా, సీనియర్ పిఓ జి. సంఘమిత్ర, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌర్య, అధికారులు వివి మధుకర్, బి. శంకర్ ఇతర అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ యరగానికి గురవయ్య సంతాప సభ

హుజూర్ నగర్ మే 29 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మాజీ కౌన్సిలర్ (27 వ వార్డు ) గౌడ సంఘం నాయకులు యరగాని గురవయ్య గౌడ్ సంతాప సభ కౌండిన్య ఫంక్షన్ హాల్ హుజూర్నగర్ లో గురువారం నాడు జరిగింది. ఈ కార్యక్రమం లో యరగాని గురవయ్య గౌడ్ మిత్రులు డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ డిసిసి మాజీ కార్యదర్శి అయిల వెంకన్న గౌడ్ మరియు మిత్ర బృందం యరగాని గురవయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యరగాని గురవయ్య గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యరగాని గురవయ్య గౌడ్ పెద్ద కుమారుడు యరగాని నవీన్ చిన్న కుమారుడు యరగాని హరీష్ మరియు సోదరులు య రగాని శ్రీనివాస్, యరగాని సత్యం అడ్వకేట్ కుక్కడపు బాలకృష్ణ హుజూర్నగర్ గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపు దాసు కృష్ణ హుజూర్నగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సైదా చిన్నం శ్రీనివాస్ బంటు సైదులు నర్సింగ్ సతీష్ శ్రీనివాస్ బానోతు కళ పిట్టల రవి పంగసిద్ధు మలకలపల్లి జగన్ బానోతు చందు బంధుమిత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు పట్టణ ప్రముఖులు అభిమానులు పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.